[illegible] కీర్తనము

శ్రీరస్తు



గోపకుమారశతకము.

(కందములు)

ప్రిహరాజు గంగరాజుచే
రచింపఁబడి,

శ్రీ మహాకాళీ ముద్రాలయమున
ముద్రించి ప్రచురింపఁబడియె.
విజయనగరం
1925.

వెల ప్రతి 1 కి] [1 అణా.

శ్రీరస్తు

శ్రీరుక్మిణీకళత్ర
సారసదళనేత్ర విమల సత్యచరిత్రా
నీరధరోపమగాత్ర
కారుణిమిత్రోఁ బ్రోవుమయ్యా ♦ గోపకుమారా. 1

శ్రీకరుఁడవనుచు భక్తవ
శీకరుఁడవటంచు శుక్ర ♦ శిష్యాళియెడన్
భీకరుఁడ వనుచుఁ గొలచెద
గోకులమణి భీమసింగి ♦ గోపకుమారా. 2

శ్రీగౌరీ శంకరులను
వాగీశ సరస్వతులను ♦ వారణముఖునిన్
యోగివరు శుకునిఁ గొలచెద
గోగోపక యుతవిహార ♦ గోపకుమారా. 3

ఇన శశి కుజ బుధ గురు కవి
దినకరసుత రాహు కేతు ♦ ధీవరులను నే
ఘనముగ మత్కృతి నెగడఁగఁ
గొనియాడెద మానసమున ♦ గోపకుమారా. 4

సలలితముగ హృదయంబున
బలినారద వాలఖిల్య ♦ భక్తులనెల్లన్
బలుమరు వినుతించు ననే
గొలచెదనీ దాసులగుట ♦ గోపకుమారా. 5

ధారుణిమద్గురు నమలా
చారునితో లేటి వంశ ♦ జలధిసుధనిసీ
తారాపుకవి ప్రవరునిఁ
గోరిభజించెదను భక్తి ♦ గోపకుమారా. 6

యతిగణ నియమంబెఱుఁగను
వితతపురాణాదులైన ♦ వీక్షింపగలే
దతిభక్తిఁ జెప్పఁబూనితిఁ
గుతుకముతోఁ గొనుముదీని ♦ గోపకుమారా. 7

తలఁచెద నినునిరతంబునఁ
గొలచెదనీపాదయుగము ♦ గొబ్బునఁబ్రోవం
దలఁపుముదయతో నన్నుఁజి
త్తులుఁబెట్టకు వేడుకొందు ♦ గోపకుమారా. 8

దినకరశత తేజా ! సుర
వినుతపదాంభోజ యుగళ! ♦ వినతాసుతవా
హన ! కృపతో నాకృతిఁగై
కొనుమా మ్రొక్కెదను నీకు ♦ గోపకుమారా. 9

నరహరినరసఖ గిరిధర
కరివరదమురారి కృష్ణ ♦ కంసధ్వంసీ
పురుహూతవినుత పదయుగ
కురుకులవనప్లితి హోత్రి ♦ గోపకుమారా. 10

వినుమానా విన్నపమున్
గనుమా కృపతోడ నన్నుఁ ♦ గదువడినోహో
యనుమా నేఁ బిలిచినఁ గై
కొనుమానా వందనములు ♦ గోపకుమారా. 11

శ్రీధరనారాయణ హరి
మాధవవసుదేవ తనయ మధుదనుజహరా
సాధుజనావన శీలా
గోధనపరిపాల విజయ ♦ గోపకుమారా. 12

మందరధర ! సుందరశర
దిందుముఖా ! మురహారణా ! సు ♦ రేశ్వరసుత ! సా
నందా ! గోవిందా ! ముచి
కుందవరద ! నంద తనయ ! ♦ గోపకుమారా. 13

మాధవ కేశవ త్రిజగ
న్నాధాశ్రీ రుక్మిణీశ ♦ నాధానిన్నా
రాధసఁజేసెదఁ గోత్రివవె
గోత్రధరహితభక్త వినుత ♦ గోపకుమారా. 14

నాగాధిప సంరక్షా
నాగాధిప భోగతల్ప ♦ నాగారిహస్థా
నాగారి నిభపరాక్రమ
గోగణపరిపాల విమల ♦ గోపకుమారా. 15

యదుసద్వంశ పవిత్రా
మదరిపు దావాగ్నిహోత్ర ♦ మహితచరిత్రా
సదయత నాహృదయంబునఁ
గుదురుగ నివసింపుమెపుడు ♦ గోపకుమారా. 16

కంజదళాయతలోచన
కుంజర రిపుశౌర్యదైత్య ♦ కుంజరసింహా
కంజభవ వినుతపదయుగ
కుంజరపతి వరదకృష్ణ ♦ గోపకుమారా. 17

సేవించెదనిన్నెప్పుడు
నావిన్నపమువధరింపు ♦ నలినదళాక్షా
నీవేదిక్కనిసన్నుతి
గోవిందాజోత్రమెపుడు ♦ గోపకుమారా. 18

వారకనీమృదుపాదాం
భోరుహములుసంతతంబుఁ ♦ బూజింతుమదిన్
కూరిమి నెల్లప్పుడునా
కోరికలొసగూర్పుమయ్యా ♦ గోపకుమారా. 19

రారాయాదవకులమణి
రారావసుదేవ తనయ ♦ రక్షింపునగో
ద్ధారా శ్రితమందారా
గోరాజతురంగ మిత్ర ♦ గోపకుమారా. 20

దామోదర సంకర్షణ
వామన కేశవమురారి ♦ వసుదేవసుతా
కామారిముఖ్యనుత
కోమలపదపద్మయుగళ ♦ గోపకుమారా. 21

వీక్షింతువుదాసులకృప
రక్షింతువుదీనజనుల ♦ రాజీవాక్షా
శిక్షింతువుదుర్మార్గుల
కుక్షిస్థితపద్మజాండ ♦ గోపకుమారా. 22

హరిహరియనివచియించిన
దురితములుండవని చెప్ప ♦ దరు పెద్దలు నే
నిరతమునిన్ను స్మరించెద
గురుతరకృపాంబోధివమయ్య ♦ గోపకుమారా. 23

సతతమునీపదయుగళము
హితమతినాహృదయమందు ♦ నిడుకొనిభక్తిన్
ధృతివాక్సుమములచేఁ
గుతుకంబునఁ బూజసేతు ♦ గోపకుమారా. 24

నారాయణనీనామముఁ
బారాయణఁ జేయునట్టి ♦ భక్తులనెల్లన్
దారకఁ బ్రోతువుసతతము
కూరిమినన్నుఁగావరాదె ♦ గోపకుమారా. 25

మానవులసురగలన నేచెడి
దానవులనుగూల్ప భువిని ♦ దశరథపృథ్వీ
జానికినుదయించితివట
గోనాగీరమణవినుత ♦ గోపకుమారా. 26

పుట్టితివిరవికులంబునఁ
బట్టితివిప్రతిజ్ఞమునులఁ బాలించుటకున్
గట్టితివి లవణవారధిఁ
గొట్టితివి సురారిచయమ్ము ♦ గోప[illegible]రా. 27

[illegible] కురుకులజుల
ఖండనమునసమయఁజేసి ♦ పాండవసుతు భూ
మండలపతిఁజేసితి వహా!
కుండలపతిశయనశౌరి ♦ గోపకుమారా. 28

కురురాజ సభను ద్రౌపది
పరిభవమును బొందినిన్నుఁ • బ్రార్థింపంగా
సరగునరక్షించితివట
కురుకులజులుసిగ్గువొంద • గోపకుమారా. 29

ఎంచెద నిను [illegible]లోఁ బూ
జించెద నిరతముమదీయ • చిత్తంబున నో
కాంచన చేలా! ననుఁజే
కొంచుఁగృపనుఁగావుమయ్య • గోపకుమారా 30

శ్రీపానీపదభక్తుల
పాపములెడఁబాపఁబ్రతినఁ • బట్టితివిక నా
పాపంబులపనయింపుము
గోపవధూచిత్తలోల • గోపకుమారా. 31

తలఁచెదవాదని న్నెప్పుడుఁ
బలికెదనీపేరుపాట • భక్తశరణ్యా
సలలితముగ నీపదములఁ
గొలిచెదనుఁ గావుమయ్య • గోపకుమారా. 32

ఏలితివి ముజ్జగంబులఁ
జాలితివి సమస్తశత్రు • జాలముఁద్రుంపన్
గ్రాలితివి కీర్తిచే భువిఁ
గ్రోలితివి యశోదపాలు • గోపకుమారా. 33

జలజభవాండములెల్లను
బాలుపొందగ బొజ్జలోనఁ • బూనియెటువలెన్
మెలఁగితివో వసుదేవుని
కులసతి గర్భమునసీవు • గోపకుమారా. 34

పాపాత్ముఁడజామిళుఁడు
నీపేరందనకుమారు • నింబిలువఁగదా
ప్రాపించె నీపదంబులు
గోపీవస్త్రాపహరణ • గోపకుమారా. 35

ముచ్చిలితివిపాల్వెరుగులు
చెచ్చెరగోపాల! సతుల • చేలములెల్లన్
దెచ్చితివి లీలనొక్కట
కుచ్చిత జనహరణ కృష్ణ • గోపకుమారా. 36

గాంభీర్యవిజిత సాగర
జంభారిప్రముఖ దేవ ♦ సంచయరక్షా
కుంభీంద్రపాపావన
కుంభజముఖవినుత దేవ ♦ గోపకుమారా. 37

రజనీచరాధములుభువి
ద్విజులనుమునివరులసురల ♦ వేధింపంగా
భుజబలమునఁగూల్చితివిలఁ
గుజనులరక్షసులనెల్ల ♦ గోపకుమారా. 38

చాణూర మల్లముష్టిక
బాణాసుర ముఖ్యదుష్ట ♦ పర్వతభిదురా!
వాణీశ జనక కాంచన
క్షోణీధర ధీరకృష్ణ ♦ గోపకుమారా॥ 39

నామానస మందునెపుడు
నీమృదుపద పల్లవముల ♦ నిల్పిభజింతున్
ప్రేమఁగదుర రక్షింపుము
కోమల నవనీరదాంగ ♦ గోపకుమారా॥ 40

కడుభక్తితోఁ గుచేలుఁడు
పిడికెఁడు పృథుకములునీకుఁ ♦ బ్రీతినొసంగన్
దడయక కృపనాతనికై
క్షడు భాగ్యమొసంగితీవు ♦ గోపకుమారా॥ 41

అనయము నీసంకీర్తన
మునసల్పు నరుఁడు మిగుల ♦ మూర్ఖుండైనన్
గనుఁగొను యమలోకముఁగనుఁ
గొనఁడని చెప్పెదరుబుధులు ♦ గోపకుమారా॥42

సంతతము నీపదంబులు
మంతనమునఁ జింతసేయు ♦ మానవులకునౌ
కింతయును బాపముండదు
కుంతీసుత పక్షసంద ♦ గోపకుమారా॥ 43

నిండుకృపను బాండవులను
భండనమున జయమొసంగి ♦ పాలించితివా
ఖండలనుత బాల్యంబున
కొండను ధరియించినావు ♦ గోపకుమారా॥ 44

పారాశర్య నదీసుత
నారదరుక్మాంగదార్జు ♦ నసప్తముఖమహా
ధీరులగు భాగవతులన్
గూరిమిదరిఁజేర్చినావు ♦ గోపకుమారా॥ 45

తలఁచిన నాతినామనమున
నిలువము కృష్ణాయటంచు ♦ నిను నేఁబిలువం
బలుకుము దృఢభక్తిగ నినుఁ
గొలచెద సతతంబునంద ♦ గోపకుమారా॥ 46

వారిజహిత శశినేత్రా
వారణపతినుతచరిత్ర ♦ వనధరగాత్రా
క్షీరాబ్ధిజాకళత్రా
కూరిమి నన్నుఁగావుమంటి ♦ గోపకుమారా॥ 47

నీమాయఁ దెలియఁదరమే
తామరచూలికిని చంద్ర ♦ ధారికైనన్
సామజపతి సంరక్షా
శ్యామలనీలాభ్రదేహ ♦ గోపకుమారా॥ 48

ఘనభక్తితోడ నినునే
మనమునఁ బూజింతునెపుడు ♦ మాధవకృపతో
నను నీపుత్రుని గతిఁజే
కొని యభయ మొసంగుమయ్య ♦ గోపకుమారా॥ 49

శివుఁడన్ననునీవే కే
శవుఁడన్నను నీవెగాక ♦ జగతీస్థలిపై
లవమంత భేదమున్నదె?
కువలయహిత భానునేత్ర ♦ గోపకుమారా॥ 50

రమ్మా నను రక్షింపఁగ
నిమ్మా నాకభయమివ్వ ♦ ఇభరాడ్వరదా
నమ్మితి నామనవిని గై
కొమ్మా మ్రొక్కెదను నిను ♦ గోపకుమారా॥ 51

రావేల నన్నుఁ బ్రోవఁగ
నీవేల బిరాననభయ ♦ మింద్రాదినుతా
నీవేతల్లివి దోడువు
గోవిందానందతనయ ♦ గోపకుమారా॥ 52

ప్రతిదినమును, నీకునమ
స్కృతు లొనరించెదను, దేవ ♦ కీ ప్రియమకనయా
హితమతి నన్నేలుహరీ
కుతుకముతో నెల్లప్రొద్దు ♦ గోపకుమారా॥ 53

హరినారాయణ కేశవ
వరదపరాత్పర మురారి ♦ వనజదళాక్షా
గిరిధర పురహర మిత్ర
గురుతరకృపఁబ్రోవుమయ్యా ♦ గోపకుమారా॥ 54

రామానుజ శ్రీమానస
ధామా యదువంశజలధి ♦ తారాధీశా
శ్యామజనక సురవందిత
కోమలనవనీరదాంగ ♦ గోపకుమారా॥ 55

జుత్త్రైన నీనామసుధన్
మత్తాకునఁబవ్వళించి ♦ మహినాశగ్రిద్దన్
గుత్తముగఁజేసినాడవు
ఇట్టెన నాశప్పుగాఁపు ♦ గోపకుమారా॥ 56

గంగాధర సన్నుత శ్రీ
రంగా శ్రీవత్సవక్ష ♦ రాజీవాక్షా
మంగళము లొసంగు భక్తుల
కొంగునబంగారమీవు గోపకుమారా ॥ 57

గరుడగమన! గిరిధర! సుర
వరసన్నుత దివ్యపాద ♦ వనజాక్ష! హరీ!
నరసఖ! కురుకులనాశన!
గురుతుగ నినుఁ గొలుతునెపుడు ♦ గోపకుమారా ॥ 58

రావయ్య బాలకృష్ణా
రావయ్య కృపాలవాల ♦ రాగుణజాలా
రావయ్య వేగ నన్నుఁ జే
కోవయ్యా జాలమేల ♦ గోపకుమారా ॥ 59

జున్నను దేనెయు శర్కర
మున్నగు తియ్యని పదార్థ ♦ ములు సరియగునే
చెన్నగు నీనామముతోఁ
గొన్నన విలుకానిఁ గన్న ♦ గోపకుమారా ॥ 60

విూనమవై సోమకుని న్
బూనికతో (జంపి వేద ♦ పుంజములబ్రహ్మ
ధీనముగ జేసితి వప్వూ
గోనాకరమాని విసుత ♦ గోపకుమార॥ 61

మందర శైలము వీ(పున(
గందుక గతిని త్తి దేవ ♦ గణమునకమృతం
బందగ జేసితివౌ ర! ము
కుందా దంతీంద్రవరద ♦ గోపకు మారా॥ 62

సూకరరూపుడవగు దును(
బ్రాకటముగ హేమనేత్రు(♦ బరిమార్చిధరన్
నీకొమ్మున నిల్పి వట
గోకుల పరిపాలనంద ♦ గోపకుమారా॥ 63

నర కేసరి రూపంబున
దురితుడగు హిరణ్యకశిపు(♦ దునుమాడి ధరన్
రూ దత్పుతునేలిన
గురువిక్రమ చక్రహస్త ♦ గోపకుమారా॥ 64

వామనుఁడవగుచు బలినిన్
భూమిపదత్రయము వేడి ♦ భువనము లెల్లన్
శ్రీ మీఱ నాక్రమించిన
కోమల నీలాభ్రగాత్ర ♦ గోపకుమారా! 65

జమదగ్నికి సూనుఁడవై
క్రమమున ముయ్యేడుమార్లు ♦ రాజుల నెల్లన్
సమయించిన సత్కైరవ
కుముదాప్త భక్తవరద ♦ గోపకుమారా! 66

దశరథ రాముఁడవగుచును
దశముఖ ఘటకర్ణముఖ్య ♦ దనుజుల ననిలో
మశకములఁ బోలి చంపిన
కుశలమతీ నందతనయ ♦ గోపకుమారా! 67

బలరామ కృష్ణులనగా
నిలలో నుదయించి ఖలుల ♦ నేపడఁచి మహీ
వలయభరముడిపినావట
కులగిరి నిభధీర నంద ♦ గోపకుమారా! 68

భువి బుద్ధరూపమున ఖల
నివహముఁ బరిమార్చి మిగుల ♦ నీతిజ్ఞుల మ
క్షువత్తోడఁ బ్రోచినావట
కువలయ పరిపాల విజయ ♦ గోపకుమారా॥ 69

కలియుగమునఁ బాపాత్ములఁ
గలిరూపము నొందికూల్పఁగలవికమీవన్
దలఁప నినుపొగడఁ దరమే!
కులగిరి నిభ ధైర్య కృష్ణ ♦ గోపకుమారా॥ 70

మామపయిఁ బడుకొనియా
మామను మధియింపఁజేసి ♦ మామనుఁజంపం
గా మహినీశుఁజెల్లును
కోమల పదకమలయుగళ ♦ గోపకుమారా॥ 71

అత్తయగు మహీకాంతనుఁ
జిత్తములర కత్తుగర్భఁ జేసితివిక చే
నత్తయగు రాధపయసున్
గుత్తుకఁ గొంటివిగదయ్యా ♦ గోపకుమారా॥ 72

సత్రాజిత్పుత్రికై సుర
ధాత్రీజముఁదెచ్చి తీవు ♦ ధాత్రీశ హిమవ
ద్ధాత్రీధర నిభధైర్య
గోత్రారి ప్రవరవినుత ♦ గోపకుమారా। 73

బాలుఁడవై యుండఁగనిను
రోలను నీతల్లి కట్టె ♦ రోషమత్తోడన్
రోలీడ్చు కొంచుమద్దులఁ
గూలఁగఁద్రోచితివి యౌర! ♦ గోపకుమారా॥ 74

రంగా దానవ గర్వవి
భంగా కరుణాంతరంగ ♦ పతగతురంగా
గంగా ధర నుతదాసుల
కొంగున బంగారమీవు ♦ గోపకుమారా॥ 75

ఆలింపు మయ్య నామొఱఁ
బాలింపుము వేగనన్నుఁ ♦ బద్మదళాక్షా
చాలింపుము చలమింకను
గోలలనానాథ వినుత ♦ గోపకుమారా॥ 76

ఓ వసుదేవ తనూభవ
యోవారిజ పత్ర నేత్ర • యోశరివరదా
ఝావజ సమాన సుందర
గోవింద ముకుంద నంద • గోపకుమారా॥ 77

సుత్రాముఁడు గర్వంబునఁ
జిత్రముగా ఱాళ్లవాన • క్షితిఁగురిపింపన్
ఛత్రము గతి గోవర్ధన
గోత్రంబెత్తితివి నీవు • గోపకుమారా॥ 78

ఫణిరాజ శయన దానవ
ఫణిసముదయ వైనతేయ • ఫణిధరమిత్రా
ఫణి గర్వ హారణవిల స
ద్గుణరత్నాకర ముకుంద గోపకుమారా॥ 79

నందతనూభవ వంచిత
బృందారక బృందశత్రు • భీమణాముని హృ
న్మందిర దీనసురద్రుమ
కుందముకుళవదన నంద • గోపకుమారా॥ 80

వారి జరిపుధరమిత్రా
వారిధర సమానగాత్ర ♦ వనరుహనేత్రా
వారిజ భవనుత పాత్రా
కోరిభజించెదను నిన్ను ♦ గోపకుమారా॥ 81

నీపుత్రికుండ నంటిని
కోపము నామీదఁబూనఁ ♦ గూడదటంటిన్
కాపాడవంటిఁ గృపతో
గోపీజన పంచబాణ ♦ గోపకుమారా॥ 82

ఎంచగ నీసాటియె? య
త్కాంచన గర్భాద్రిపతి ♦ కానాధులు, హే
పంచశరజనక! నన్నున్
గొంచక రక్షింపరమ్ము ♦ గోపకుమారా॥ 83

సంతతము తావకపద
చింతన సేయుదునటన్నఁ ♦ జిత్తము నాకొ
క్కింతయుఁ దిరముగ నుండదు
కుంతీసుతపాల కృష్ణ ♦ గోపకుమారా॥ 84

నిజభక్తి నిశ్చలంగొలచెద
సుజనులతోఁ జెలిమిసేతు ♦ సుస్థిరమతినై
భజియించెదనిను సతతము
కుజనవిదూరా ముకుంద ♦ గోపకుమారా॥ 85

భువినీమాయ నెరుంగన్
భవుఁడు సమర్థుండుగాఁడు ♦ పరులకు వశమే?
రవికోటితేజ నిను ని
క్కువభక్తిఁ దలంతునెపుడు ♦ గోపకుమారా॥ 86

నిబ్బరముగఁ బూతనచను
గుబ్బలఁ గబళించిపాలు ♦ గ్రోలెదుమిషచే
నబ్బగముగఁ దత్ప్రాణముఁ
గొబ్బునఁ బీల్చితివియార! ♦ గోపకుమారా॥ 87

నీపాదపంకజంబులు
ప్రాపుగ మదినమ్మినాడ ♦ పద్మనయన నా
పాపంబులెల్లఁ బాపుము
గోపనఘాశంభరారి ♦ గోపకుమారా॥ 88

వారణ కృపువిభవిక్రిం
వారణపతిరక్షదనుజ ♦ వారణసింహా
దూరీకృతాఘ సంచయ
కోరికలొసంగూర్చి ప్రోవు ♦ గోపకుమారా॥ 89

సంతతముభక్తి నినున్
స్వాంతమున నిల్పిగొలుతు ♦ సరసిజనేత్రా
వంతలుడిపి రక్షింపుము
కుంతీసుత వరదనంద ♦ గోపకుమారా॥ 90

అనుదినమును నిను కృష్ణ స
మున నిల్పిభజింతు మోద ♦ మున వనజాక్షా
కనికరముంబూని సమసర
గునం గావగదయ్య తండ్రి ♦ గోపకుమారా॥ 91

నేపాపవర్తనుడనని
కాపట్యుడననుచు మిగుల ♦ గర్వినటంచున్
గాపాడకుంట న్యాయమె ?
కోపము నీకుండ జనునె ? ♦ గోపకుమారా॥ 92

తనయులు తప్పొనరించిన
జనకులు సైరించిపోవ ♦ జగతినిధర్మం
బనఘా తనయులపై జగ
గాని పోవకయునికిగునె? ♦ గోపకుమారా॥ 93

భవభయహర భవనీరజ
భవసురపతివినుతపాద ♦ పంకజయుగళా
సవినయముగ మ్రొక్కెద మ
మ్మావననుం గాపాడుమెప్పుడు ♦ గోపకుమారా॥ 94

భావజజనకా యదుకుల
పావన జగదేకవీర ♦ భవ్యవిచారా
దేవస్తుత పాదాంబుజ
గోవర్ధన శైలధరణ ♦ గోపకుమారా॥ 95

బృందావన సంచారా
బృందారకపతినుతా ♦ బృందశరీరా
మందరభూధరధీరా
కుందేందు సమానకీర్తి ♦ గోపకుమారా॥ 96

నిర్మదముల నిర్వికారుల
నిర్మోహుల నిరతిశయుల ♦ నిశ్చలమతులన్
నిర్మల భక్తులనెప్పుడు
కూర్మి నిబ్రోచెదవు నీవు. ♦ గోపకుమారా॥ 97

వాణీశ మఘవముఖ గీ
ర్వాణస్తుత దివ్యపాద ♦ వనజాతినత
త్రాణ సరోరుహ నేత్రా
క్షోణీసుర సంఘరక్ష ♦ గోపకుమారా॥ 98

యదుకుల సాగరచంద్రా
మదనజనక సదయ హృదయ ♦ మదరిపుజైత్రా
వదలక సతతమునిలువుము
ఎదురుగ నాహృదయమందు ♦ గోపకుమారా॥ 99

హాటక భూధర ధీరా
హాటక గిరిచాపవినుత ♦ హాటకవసనా
హాటకరుక్మాంగద నే
గోటినమస్కృతులొనర్తు ♦ గోపకుమారా॥ 100

దుర్మదము విడిచినతము
నిర్మల భావంబుతోడ ♦ నినుసేవింపన్
కర్మలు తెగునని వింటిని
కూర్మి నిదరిజేర్పు నన్ను ♦ గోపకుమారా॥ 101

కాటక కేతన జనకా
పాటీరాగరు విలిప్త ♦ భాసురవక్షా
హాటకదివ్యాంబర మణి
కోటీరాంగదవిభూష ♦ గోపకుమారా॥ 202

కంఠీరవవిక్రమ శిత
కంఠస్తుతపాత్రి నీల ♦ ఘనవిభగాత్రా
కంఠకలితకౌస్తుభ వై
కుంఠపురాగార నంద ♦ గోపకుమారా॥ 103

రవికోటితేజవిను మిక
సవినయముగ యూజ్ఞవల్క్య ♦ శాఖోద్భవుఁడన్
కవితాకన్య నొసంగితిఁ
కువలయ పరిపాలనీకు ♦ గోపకుమారా॥ 104

క్షితిగంగ రాజనామా
స్వతుఁడన్ ప్రహరాజు వంశ • నీరధిభవుఁడన్
శతకము నీకర్పించితిఁ
గుతుకమునఁ బరిగ్రహింపు • గోపకుమారా! 105

ఒప్పుగ నీకొసఁ గితిఁ గను
మప్పాగై కొనుము కంద • హారంబిది నా
తప్పులు మన్నింపుము నిను
గొప్పగఁ బూజింతు నెపుడు • గోపకుమారా! 106

నతిఁ జేసెద లోకేశా
నతిఁ జేసెద పరమపురుష • నతిఁ జేసెద నా
గతి నీవేయని నమ్మెదఁ
గుతుకముతో నెల్లప్రొద్దు • గోపకుమారా! 106

వందనము భక్తవత్సల
వందనము పురందరాది • వందితచరణా
వందనము దీనపోష ము
కుందా కరుణాంతరంగ • గోపకుమారా! 108

—: సమాప్తము. :—

శాలివాహన శకపు, వ ♦ త్సరములందు
శైల పుర హస్తి చంద్రుల ♦ సంఖ్యలోన
చైత్రశుద్ధసప్తమి నాఁడు ♦ శతకమనుచు
గంగరాజు కవి రచించె ♦ ఘనులుపొగడ॥

షట్పాద సీసము.

శ్రీ విష్ణునాభిరా ♦ జీవనాభవులలో
బ్రహ్మరాతిసుతుండు ♦ భక్తితోడ
సూర్యదేవునిచెంత ♦ శుక్లయజుర్వేద
మభ్యసించె నతండు ♦ యాజ్ఞవల్క్యుఁ
డతని శిష్యులలోన ♦ నధికుఁడై విలసిల్లి
జమదగ్నిసుతుఁ డవ్వ ♦ జగతినెల్ల
దానంబుగాఁ గొన్న ♦ మౌనిగోత్రంబున
జన్మించె మూర్తి ♦ సోమవంశ
జలధిచంద్రుఁ డనంగ ♦ జగ్గప్పయతనికి
సుతుఁ డురామస్వామి ♦ సుగుణసాంద్రుఁ
డవనీసుతనుఁ బోలు ♦ నట్టి వేంకటసీత
మాంబసమేతుఁ డై ♦ యశముఁ గాంచె

గీ॥ నామహానీయుఁ డిదిగాంచి ♦ యాదరించి
యచ్చువేయించి ప్రకటించె ♦ సమ్మతముగ
నంద తనయుఁడు వారికా ♦ నంద మొసఁగి
భూరికృపతోడ, సతతంబుఁ బ్రోచుఁ గాత॥

గోపకుమార శతకము

13719